9

*రూపాంతరపు జీవితం*

*యేసు బోధించిన*

*కథలోని*

*క్షమించు జీవితమైయుంది*

# క్షమించబడి క్షమించని దాసుడు

## (మత్తయి 18:21-35)

మత్తయి 18 క్షమాపణను గూర్చినది. గొఱ్ఱెను పోగొట్టుకొనిన కాపరి దానిని వెదకవెళ్ళాడు. దాన్నికనుగొని, "తప్పిపోని తొంబదితొమ్మిది గొఱ్ఱెలకంటె దొరికిన దీనివిషయమై అతడు ఎక్కువగా ఆనందించాడు." పాపులను దేవుడు అంతగా ప్రేమించి క్షమించగోరుతున్నాడు.

ఒక సహోదరుడు నీయెడల తప్పిదము చేసినయెడల ఏమి చేయాలో యేసు చెప్పారు. అతనియొద్దకు పొమ్ము. "అతడు నీ మాట వినినయెడల నీవు నీ సహోదరుని దక్కించుకున్నావు." లేకుంటే యిద్దరు ముగ్గురుని నీతో కొనిపొమ్ము. అతడు వారి మాట యు విననియెడల, సంఘానికి తెలియజేయి. ఈ విధానం మారుమనస్సు క్షమాపణ కొరకు ఉద్దేశింపబడింది. ఇందు గుప్తమైయున్నదేమంటే, పాపి మారుమనస్సు పొందడానికి నీవేమి చేయగలవో దానినంతటిని జరిగించి, అతడు మారుమనస్సు పొందిన తరువాత వాని క్షమించు! (మత్తయి 18:15-20).

మనం దీన్ని చదివినప్పుడు, దాని తీవ్రతను బట్టి యింప్రెస్ చేయబడసాగుతాం. కాని పేతురు యింప్రెస్ చేయబడలేదు. మారుమనస్సు పొందిన పాపి క్షమించబడాలనే వాస్తవంతో అతడు యింప్రెస్ అయ్యాడు. అయితే ఎంత తరుచుగా ఆ క్షమాపణ విస్తరింపచేయబడాలో దాని విషయంలో అతడు ఆశ్చర్యపోయాడు.

> ఆ సమయమున పేతురు ఆయన యొద్దకు వచ్చి, "ప్రభువా, నా సహోదరుడు నాయెడల తప్పిదము చేసినయెడల నేనెన్ని మారులు అతని క్షమింపవలెను? ఏడు మారుల మట్టుకా?" అని అడిగెను. అందుకు యేసు అతనితో ఇట్లనెను, "ఏడుమారుల మట్టుకే కాదు, డెబ్బది ఏళ్ల మారులమట్టుకని నీతో చెప్పుచున్నాను" (మత్తయి 18:21, 22).

తన యెడల పాపము చేసినవానిని ఏడు మారుల మట్టుకా అని అడగడంలో, పేతురు, యూదా మత సంబంధమైన రబ్బీల సలహాను అధిగమించాడు. ఒక వ్యక్తి మూడు సార్లు క్షమించాలి నాల్గవ సారి క్షమించకూడదనివారన్నారు.[1] "ఏడు మారులు మట్టుకే కాదు - డెబ్బది ఏళ్లమారుల మట్టుకని" ప్రభువైన యేసు అన్నారు.

ఒక నోటు బుక్ పట్టుకొని, మనయెడల పాపం చేసిన వానిని 490 సార్లు మట్టుకే క్షమించాలని, అంతకు ఎక్కువ క్షమింపకూడదని ప్రభువువారి భావం కాదు. నీవు నాయెడల 490వ సారి పాపం చేశావు. నేను నిన్ను క్షమించాలి, అయితే 491వ సారి, "ఆహా! ఈ సారి బహు తరచుగా జరిగింది! ఇది నేను క్షమించనవసరం లేదు!" నేను చెప్పాలని ఆయన అర్థంకాదు, పాపం ఎంత తరుచుగా జరుగుతుందో క్షమాపణ అంత తరుచుగా జరగాలి, యితరులు మనకు విరోధంగా ఎంత తరుచుగా పాపం చేసినా, మనం క్షమించుకొంటూనే పోతూ ఉండాలని ఆయన అర్థం.

అప్పుడు క్షమాపణ మీద ఈ పాఠాన్ని అమలుచేయడానికిగాను ఒక మహా గొప్ప క్షమించబడి, ఒక అల్పమైన అప్పును క్షమించలేనివాని కథను యేసు చెప్పారు. అతడు *క్షమింపబడి క్షమించని దాసుడైయున్నాడు.* కథలోని నాలుగు వెవ్వేరు అంచలలో క్షమాపణకు అతడు సంబంధం కలిగియున్నట్టు చూస్తాం.

## అతడు క్షమింపబడిన దాసుడైయున్నాడు

వచనం 23లో మనం యిలా చదువుతాం: "కావున పరలోక రాజ్యము, తన దాసులయొద్ద లెక్క చూచుకొనగోరిన యొక రాజును పోలియున్నది." ఉపమానములోని రాజు దేవుని ప్రతినిధిగా చెప్పబడ్డాడు. ఇందునుబట్టి, *దేవుడు మనలను బాధ్యులుగా ఎంచుతాడు* అని ఈ కథ గుర్తుచేస్తుంది. ఆయన మనలను ఎరుగు; ఆయనకు మన పాపములు తెలుసు; ఆయన మన పాపములను మన లెక్కలో చేర్చుతాడు. ఒక దినాన ఆయన మన "లెక్కలను తేల్చుతాడు." తీర్పుదినాన అది మంచిదైనా చెడ్డదైనా, మనం జరిగించిన ప్రతిక్రియకు ఆయన లెక్క అడుగుతాడు (రోమా 2:6; ప్రకటన 20:12; ప్రసంగి 12:13).

వచనం 24లో మనమీలా నేర్చుకుంటాం: "అతడు లెక్క చూచుకొన మొదలు పెట్టి నప్పుడు, అతనికి పదివేల తలాంతులు అచ్చియున్న యొకడు అతనియొద్దకు తేబడెను." మన మనస్సులో నాటుకునే మొదటి సంగతి అతడు అచ్చియున్న మొత్తం: పదివేల తలాంతులు!

నా బైబిలులోని ఫూట్‌నోటులో ఒక తలాంతు వెయ్యి డాలర్లు కావచ్చు అని ఉంది. అది చాలా ఖరీదుగా వేయబడిన అంచనా. అది వెండి తలాంతని ఊహించి – దాని విలువ 1600 లేక 1700 డాలర్లు అని అనేకమంది వ్యాఖ్యాన కర్తలు తలంచారు – అంటే మనం అనుకునే దానిమీద 60 లేక 70 శాతం ఎక్కువ పైగా, ఒక వేళ బంగారు తలాంతే ఉద్దేశింపబడినట్టయితే, దానికంటె యిరవై రెట్లు ఎక్కువైయుంటుంది! అదైతే ప్రతి తలాంతు 34000 డాలర్ల ఖరీదౌతుంది – మనం లెక్కించేదానికంటె 34రెట్లు ఎక్కువ. అయితే మనం ఖరారైన 1000 డాలర్ల సంఖ్యనే వాడదాం. అది తలాంతు విలువగా భావించుదాం. ఈ రేటు ప్రకారం, అతడు 10,000,000 డాలర్లు బాకీపడ్డాడు. ఆ సంఖ్య ఊహనే తత్తర పుట్టిస్తుంది. అత్యంత ధనవంతునికో 10,000,000 డాలర్ల అప్పు అంటే అది చాలా పెద్ద మొత్తంలో అప్పుగా తోస్తుంది.

అయితే అది కథలోని ఒక భాగం మాత్రమే. ఆ 10,000,000 అప్పటి డాలర్లు

యిప్పుడైతే 10,000,000 ఎంతో ఎక్కువ కొనగలిగేదే. వాస్తవానికి, దేనారమనేది పసివాడి ఒక నాటి కూలి. ద్రాక్షాతోటలో పని చేసిన కూలీలకు యిచ్చింది ఒక దేనారమే (మత్తయి 20:1–6).[2] అంటే, ఆ మనిషి తన యజమానికి 50,000,000 దినాల కూలి బాకీ పడ్డాడు! ఉదాహరణకు వారానికి సగటున 250 డాలర్ల కూలి అనుకో. దాన్ని అయిదు చేత భాగించితే 50 డాలర్లు సగటు దినపు కూలి. దాన్ని 50,000,000 దినాలకు హెచ్చించితే, నీకు 2,500,000,000 డాలర్లు వస్తుంది. అతడు తన యజమానికి ఎంత అప్పుపడియున్నాడంటే, అది నేడు 2,500,000,000 డాలర్లకు సమానము!

దీనినుండి మనం నేర్చుకునేదేమి? *తాను చెల్లింపగల సామర్థ్యాన్ని ఎంతో మించిన అప్పు అతనికుంది!*

ఈలాటి పరిస్థితిలోనికి అతడు ఎలా వెళ్లాడు? ఎవనికే తెలియదు. ఆ సేవకుడు ఒక ప్రభువైయుండి పన్ను వసూళ్లను మోసగించియుండవచ్చు లేదా రాజ్యసంబంధమైన డబ్బును దొంగిలియుండవచ్చునని ఒక వ్యక్తి అన్నాడు. అయితే, ఆలాటి బ్రహ్మాండమైన అప్పు అది కూడా కారణంకాకపోవచ్చు. ఒక వ్యక్తి యిలా రాశాడు:

> ఆ అప్పు ఎంత బ్రహ్మాండమైనదో దాని విషయమై కొంత ఐడియా యివ్వాలంటే, పాలస్తీనా యొక్క అయిదు రాష్ట్రాల (యూదులు, సిరియా, ఇదూమియ, సమరయ మరియు గలిలయ) పన్ను ఆదాయం మొత్తం కేవలం 800 తలాంతులు మాత్రమే. మరో విధంగా చెప్పాలంటే, ఆ దేశపు జాతీయ బడ్జెట్ మొత్తంకంటె పదిరెట్లు ఎక్కువై యుంది.[3]

అంత ఒకడు ఎలా అచ్చియుండగలడో? దానికి జవాబుగా నాకు తోస్తుందేమంటే, అంతటిది అతడు చేయలేదని! అంతటి లోతుగా అప్పులో కూరుకుపోవడం అసాధ్యం!

ప్రభువైన యేసు ఆలాటి సంఖ్యను ఎందుకు ఉపయోగించియుంటారు? పరలోక రాజ్యములో పాపక్షమాపణ ఏమైయుంటుందో ఆయన చూపగోరినట్టున్నారు (మత్తయి 18:23). దేవుని క్షమాపణా పరిమాణం ఎంతటిదో తన శ్రోతల మనస్సులో నాటుకోవాలని ఆయన ఉద్దేశించినట్టున్నారు. వారు దేవుని పిల్లలైనప్పుడు, వారు పొందిన పాపక్షమాపణా విలువ నొక్కిచెప్పబడింది.

ఇంతకు పాఠమేమంటే, మన పాపమునుబట్టి మనమును నిరీక్షణలేనంతగా రుణపడియున్నాం. పాపము ఎంత భయంకరమైనదంటే, మనలను మనము ఎన్నటికి సరిచేసికోలేనంతగా సర్వశక్తుడగు దేవుని అది బాధిస్తుంది. మనం తీర్చలేనంతగా ఆయనకు రుణపడియున్నాం!

వచనం 25లో మనమిలా చదువుతాం: "అప్పు తీర్చుటకు వానియొద్ద ఏమియు లేనందున, వాని యజమానుడు వానిని, వాని భార్యను, వాని పిల్లలను వానికి కలిగిన యావత్తును అమ్మి, అప్పు తీర్చవలెనని ఆజ్ఞాపించెను." అతడు దాన్ని చెల్లించడానికి ఎంతకాలం పడుతుంది? ఆ అప్పు 10,000,000 డాలర్లకు

సమానమనుకుందాం. అయిదు శాతం వడ్డీ అనుకుంటే, దాని వడ్డీయే సంవత్సరానికి 500,000 డాలర్లు ఔతుంది! అతడు చెరసాలలో ఉండగా ఆ మొత్తాన్ని చెల్లించడానికి ఎలాటి అవకాశముంటుంది? ఒక వేళ తన కొరకు ఒక వందమంది పనిచేసినా, ఆ అప్పుమీద అయ్యే వడ్డీని కట్టడానికే బొటాబొటీలుగా ఉంటుంది! అంటే, తాను అచ్చియున్నది చెల్లించే అవకాశమే ఉండదు. తన మిగిలిన దినాలన్నీ చెరసాలలోనే అతడు నిలిచిపోతాడు. *అతని శిక్ష శాశ్వతంగా ఉంటుంది!* [జీవితాంతం వరకు]

మన సంగతికూడా ఆలాటిదే: పాపం ఎంత భయంకరమైనదంటే, దానికి న్యాయమైన శిక్ష నరకమే. మనం అచ్చియున్న రుణాన్ని చెల్లించడానికి చాలినంత బాధ మనం అక్కడ ఎన్నడును అనుభవించం. *గనుక, ఆ దాసుని దానివలె, మన శిక్షకూడా ఉంటుంది. కాకపోతే అది ఈ జీవితకాలం వరకు, మనదైతే, నిరంతరం ఉంటుంది!*

తత్ ఫలితంగా, ఈ ఉపమానంలో క్షమింపబడని పాపియొక్క పరిపూర్ణమైన రూపచిత్రం ఉంది: అతడు పాపం చేశాడు, అందరూ పాపం చేశారు (రోమా 3:23). తన పాపమునకు తాను లెక్క చెప్పవలసినట్టు దేవుడు అతని నిలబెట్టాడు. అతని పాపం ఎంత భయంకరమైనదంటే, తానుగా ఎన్నడే చెల్లింపలేనంత భయంకరత్వాన్ని అది సృష్టించింది. అతడు నిరీక్షణలేనంతగా నశించిపోయాడు. ఆయనకు వ్యతిరేకంగా తాను చేసినా దాన్ని తీర్చడానికి తాను చేయగలిగిందేమియులేదు. చివరికి, తన పాపమునకు లెక్క అడిగి ఆ పాపముకొరకు దేవుడు అతని శిక్షిస్తాడు, ఆ శిక్ష ఏమి? “పాపమునకు వచ్చు జీతము మరణము” (రోమా 6:23). నరకంలో దేవునినుండి శాశ్వతంగా వేరుచేయబడడమే ఆ మరణం! ఎంతటి దుఃఖకరమైన చిత్రమది! అయితే ఆ కథ దానితో ముగియలేదు. ఆ మనిషిని మనము మరొక స్థితిలో చూస్తాం.

## అతడు క్షమింపబడిన దాసుడు

వచనం 26లో మనమిలా చదువుతాం, “కాబట్టి ఆ దాసుడు అతని యెదుట సాగిలపడి మ్రొక్కి – నాయెడల ఓర్చుకొనుము, నీకు అంతయు చెల్లింతునని చెప్పగా.” అయినా అతడు దీన్ని చూచాడు: తాను క్షమింపబడే ఒకే అవకాశము కనికరముగల యజమాని కనికరము మీద తన్నుతాను విసరివేసికొనడమే. తాను ఎన్నడూ దానిని చెల్లించలేడని ఆలోచించాడు.

మనకు కూడా అదే అవకాశం. మన సత్‌క్రియ్‌లచేత మనం రక్షించుకోలేం. *మనం రక్షింపబడడానికి ఒకే మార్గం కనికరముగల దేవుని కనికరముమీద మనలను మనం పడవేసికొనడమే!* నీవు క్షమింపబడడానికి సిద్ధపడినప్పుడు (ఈ క్రింద వర్ణింపబడి నట్టి) తప్పుడు స్వభావంతో రావద్దు: “చూడండి, దేవా, నేను చాలమంచివాడను, నేను ఎక్కువ భక్తిగలవాడిగా ఉండలేదు. చివరికి నేను నీతో ఉండ తీర్మానించి, సంఘంలో భాగం–గా ఉండగోరుతున్నా. ఈ విషయంలో మనం బేరమాడుకోవచ్చు. నీవు నా పాపాలు క్షమించనిష్టపడితే, నేను బాప్తిస్మం పొందుతాను. అప్పుడు నేను నీ పక్షంగా ఉంటా. నన్ను నీ పక్షంగా చేర్చుకొనడంలో నీవు అదృష్టవంతుడవౌతావు.” క్షమించబడే విధానం యిదికాదు! క్షమించబడడానికి నీవు చెప్పవలసింది, “తెచ్చుటకు నా చేతిలో ఏమీ లేదు;

నీ సిలువ పై నేను ఒరుగుతాను" అని. అదికూడ నీవు చెల్లించగల దానికంటే దేవునికి ఎంతో ఎక్కువ రుణపడినట్టు గుర్తించాలి. సుంకరి ప్రార్థించినట్టు, "దేవా, పాపినైన నన్ను కరుణించు"మంటూ అడుక్కోవాలి. "నేను పరలోకమునకు విరోధంగా పాపం చేశాను, నేను యోగ్యుడను కాను" అంటూ తప్పిపోయిన కుమారుడు ఒప్పుకున్నట్టు రావాలి.

దేవుడు బైబిల్లో యిచ్చిన రీతిని నీవు క్రీస్తునొద్దకు రావాలనుకో: యేసునందు విశ్వాసముంచుతూ (యోహాను 8:24), నీ విశ్వాసాన్ని ఒప్పుకొంటూ (మత్తయి 10:32), నీ పాపములవిషయమై మారుమనస్సు పొందుతూ (లూకా 13:3), రక్షింపబడడానికి బాప్తిస్మం పొంది రావాలి (మార్కు 16:16). అయితే, నీవు వాటిని జరిగించేటప్పుడు దేవునితో ఏదో బేరమాడుతున్నట్టు చేయ*కూడదు*: "నీ పక్షంగా అనేక పనులు నీ వంతులో అంతమాత్రపు రక్షణ" దేవుని కనికరంకొరకు గోజాడుతున్నట్టు వినయముగా వీటిని జరిగించాలి – నీవు చేసేది ఏదీ రక్షణను సంపాదించలేదనే గ్రహింపుతో చేయాలి.

వచనం 27 యిలా అంటుంది, "ఆ దాసుని యజమానుడు కనికరపడి, వానిని విడిచిపెట్టి, వాని అప్పు క్షమించెను." ఇక్కడ శుభవార్త ఉంది! ఆ దాసుడు చెల్లింపజాలని అప్పును ఆ రాజు ఉచితంగా క్షమించాడు. మనకు వర్తింపచేయబడినప్పుడు, కృప అని పిలువబడేది అదే. *మనం రక్షింపబడినప్పుడు, మనం పాత్రమైన దానియంతటికంటే ఎంతో అధికంగా దేవుడు క్షమిస్తాడు!* మనం సంపాదించని అనుగ్రహమును మనపై ప్రసాదిస్తాడు మనం ఎన్నడే చెల్లించని అప్పును, ఎన్నడే చెల్లించలేనిదానిని ఆయన రద్దుపరచుతాడు!

అప్పు చెల్లించిన *తరువాత* కథలో రాజు తన సేవకుని క్షమించలేదని గమనించు. ఆయనకు మనం అచ్చియున్న రుణాన్ని రద్దుచేయడానికి తగినన్ని పనులు చేసినప్పుడు దేవుడు మన పాపములను రద్దుచేసినవాడు కాడు. వాటి కొరకు నిత్య నరకంలో చెల్లించగోరడంకంటె, మన పాపముల దోషారోపణను పరిహారముగా ఆయన క్రీస్తు రక్తాన్ని అంగీకరిస్తాడు. (తీతు 3:5 చూడు.)

అయితే కథ అక్కడ అంతం కాలేదు. క్షమించబడిన తరువాత, ఆ దాసుడు మరొకని క్షమించుటలో తప్పిపోయాడని చెప్పడం విచారకరం.

## అతడు క్షమించని దాసుడు

వచనం 28లో మనమిలా చదువుతాం: "అయితే ఆ దాసుడు బయటకు వెళ్లి తనకు నూరు దేనారములు అచ్చియున్న తన తోడిదాసులలో ఒకని చూచి, వాని గొంతు పట్టుకొని – నీవు అచ్చియున్నది చెల్లింపుమనెను." వాడెంత దుర్మార్గుడు! అతడు క్షమింప బడ్డాడు. తాను ఆనందించుతూ ఉండవలసింది. ప్రతివాని పట్ల మంచిగా అతడు మెలగవలసి యుండింది. తనకు అచ్చియున్నదంతా ఉచితంగా క్షమించి ఉండవలసియుంది.

అయితే అతడు రాజునొద్దనుండి నేరుగా బయటకి వచ్చాడు. తనకేదో కొంత అప్పు ఉన్నవాని గొంతు పట్టుకొని, "నీవు అచ్చియున్నది చెల్లించుమని బాధింపసాగాడు!"

వాస్తవమేమంటే, అతనికి అచ్చియున్నది నూరు దేనారములే, అది దాదాపు 20 డాలర్లకు సమానం కావచ్చు. లేక అది నూరు దినాల కూలి. నేడు దాన్ని 5,000 డాలర్లగా లెక్కింపవచ్చు. ఇది కొంత మొత్తమైనా, చెల్లింపగల మొత్తమైయుంది. అయినా, యింతకు ప్రాముఖ్యమైన విషయమేమంటే, దీనికిని అతడు క్షమింపబడిన దానికి మధ్యగల తారతమ్యం. 20 డాలర్ల అప్పును 10,000,000 అప్పుకును పోల్చి చూడు! అతడు అచ్చియున్నది క్షమింపబడిన దానిలో ఒక్క శాతం మాత్రమే 2/10,000.

దీనినుండి మనం ఏమి నేర్చుకుంటాం? కేవలం యిదియే: *మనం క్షమింపబడడానికి పిలువబడింది ఏ మాత్రమైనా, దేవుడు మనలను క్షమించిన దానితో పోల్చడానికి అరంభించనే కూడదు.* నీకు వ్యతిరేకంగా యితరులు చేసే పాపాలు ఎంతగొప్పవైనా, దేవుని యెదుట నీ పాపాలు అనంతంగా గొప్పవైయున్నాయి. గనుక, యితరులు నీకు విరోధంగా చేసిన తప్పులెన్నియైనా; యిష్ట పూర్వకంగా నీవు క్షమించవలసి యుంది కదా?

తరువాత రెండు వచనాలలో మనం యిలా చదువుతాము: "అందుకు వాని తోటి దాసుడు సాగిలపడి – నాయెడల ఓర్చుకొనుము, నీకు చెల్లించెదనని వానిని వేడుకొనెను గాని వాడు ఒప్పుకొనక అచ్చియున్నది చెల్లించువరకు వానిని చెరసాలలో వేయించెను." మన కథలోని దాసుడు క్షమించబడ్డాడు కాని క్షమింపనొల్లకున్నాడు. అతడు తన రాజుయొక్క స్థానంలో తానే నిలిచియున్నాడు. క్షమించడానికి అతనికి అధికారముంది. రాజుయొక్క మాదిరినుండి తానేమియూ నేర్చుకొనలేదు. అతడు రాజుయెదుట సాగిలపడినప్పుడు, రాజు అతనిని క్షమించాడు, అయితే తన తోటి దాసుడు తన ఎదుట సాగిలపడినప్పుడు, అతడు క్షమించ నిరాకరించాడు.

కొన్ని సార్లు మనం అలాగే ఉంటాం: *మనం క్షమింపబడినా, క్షమించడానికి మనం నిరాకరించుతాం.* ఒకప్పుడు నాకు చివాట్లుపెట్టాడు. ఆ చీవాట్లను క్షమించ డానికి బదులు, ఈ సారి అతడు నాకు కనబడినప్పుడు, నేను దాని జ్ఞాపకం చేసికొని అతనికి నేను చీవాట్లు పెడతాను. అఫీసులో నాకు రావలసిన ప్రోమోషన్ లోగుట్టుగా ఏదో చేసి యింకొకడు దాన్ని కొట్టేశాడు. అతని నూతన ఉద్యోగంలో అతనికి ఆటంకం కలిగించడానికి నేను సమస్తం జరిగిస్తాను.

ఈలాటివి సంఘంలో సహా జరుగుతాయి: వారు నన్ను క్లాసు చెప్పనివ్వరు, ఎవరైనా అనారోగ్యంగా ఉంటే వారందరిని గూర్చి ప్రకటన చేస్తారు, కాని నాకు అనారోగ్యంగా ఉన్నప్పుడు వారు ఎన్నడే ప్రకటన చేయరు. నేను వారికి చూపిస్తా; వారిని నేను క్షమించను. వారికి విచారం కలిగించేలా చేస్తాం. నాకు చేతనైన ప్రతి విధానంలో వారిని గాయపరచుతా. *మనం ఎంతో క్షమించబడ్డాం, కాని మనకు విరోధంగా చేసిన "పాపాలు" బహు చిన్నవైనా మనం క్షమించ నిరాకరిస్తాం.*

వచనం 31లో మనమిలా చదువుతాం: "కాగా వాని తోడి దాసులు జరిగినది చూచి, మిక్కిలి దుఃఖపడి, వచ్చి, జరిగినదంతయు తమ యజమానునికి వివరముగా తెలిపిరి." క్రైస్తవులు క్షమించలేనప్పుడు, మిక్కిలి దుఃఖపడడం సరియే. అయితే ప్రధానమైన పాయింటు రాజు దాని కొనుగొనడం. *మరియు రాజు – దేవుడు – మనం*

*క్షమించ తప్పిపోయినదెప్పుడో – ఎరుగును!*

ఆ దాసుని తరువాత స్థితికి అది మనలను తెస్తుంది:

## క్షమింపబడని దాసుడుగా అతడౌతాడు

ఎంతవరకు అతడు క్షమించ నిరాకరిస్తాడో, అంతవరకు అతడు క్షమించబడడు.

వచనాలు 32, 33 యిలా అంటున్నాయి, "అప్పుడు వాని యజమానుడు వానిని పిలిపించి – చెడ్డ దాసుడా, నీవు నన్ను వేడుకొంటివి గనుక నీ అప్పంతయు క్షమించితిని; నేను నిన్ను కరుణించిన ప్రకారము నీవును నీ తోడి దాసుని కరుణింపవలసి యుండెను గదా అని వానితో చెప్పెను." క్షమించబడిన ఆ మనుష్యుడు అదేరకమైన క్షమాపణ యితరులకు యివ్వడం న్యాయమే.

*దేవునిచే ఉచితంగా క్షమించబడిన మనము యితరులకు అదే రకమైన క్షమాపణ యివ్వడం కేవలం న్యాయమే [ధర్మమే]!* అలా చేయడానికి మనం ఆజ్ఞాపించబడ్డాం: "ఎవడైనను తనకు హానిచేసెనని యొకడనుకొనినయెడల ఒకని నొకడు సహించుచు ఒకని నొకడు క్షమించుడి, ప్రభువు మిమ్మును క్షమించినలాగున మీరును క్షమించుడి" (కొలస్సయులకు 3:13). దేవుడు మనలను ప్రేమించినట్టు మనము యితరులను ప్రేమించాలి మరియు దేవుడు మనలను క్షమించిన ప్రకారము మనమును క్షమించాలి!

అయితే; "అతడు క్షమించబడవలసినంత మంచివాడు కాదు" అని మనం ఆక్షేపణ చెప్పవచ్చు. దేవుడు మనలను క్షమించినప్పుడు మనం ఎంతమంచివారం? లేదా: "క్షమించడానికి వీలు లేనన్ని భయంకరమైన కార్యాలు అతడు నాకు చేశాడు" అని నీవు అనవచ్చు. దేవునికి మనం చేసిన భయంకరమైన సంగతులు ఏలాటివి? అని పదివేల తలాంతులకు సమానమైనవి. యేసు కొరడాలతో కొట్టబడ్డారు, ముఖం మీద ఉమ్మివేయబడ్డారు, అపహాస్యం చేయబడి, కొట్టబడి సిలువ వేయబడ్డారు! అయినప్పటికి ఆయన యింకను క్షమించ యిష్టబడుతున్నారు. లేదా "అతడు ఎన్నడే నా యొద్దకు వచ్చి క్షమాపణను వేడుకొనలేదు" అని నీవు అనవచ్చు. "తండ్రీ! వీరేమి చేయుచున్నారో వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించుమని" యేసు ప్రార్థించకముందు ఆయనను ఎవడైనను క్షమాపణ కొరకు వేడుకొనరా?

మరోవిధంగా చెప్పాలంటే, మనం క్షమించ నిష్టపడకపోవడానికి ఏ సాకు లేదు. దేవుడు మనలను ఉచితంగా క్షమించ నిష్టపడినట్టు, మనమును యితరులను ఉచితంగా క్షమించనిష్టపడాలి!

వచనం 34 యిలా అంటుంది: "అందుచేత వాని యజమానుడు కోపపడి, తనకు అచ్చియున్నదంతయు చెల్లించువరకు బాధపరచువారికి వానినప్పగించెను." క్షమించలేని దానికి వచ్చే పరిణామాలేవి? *మొదటిది, క్షమించుటలో మనం తప్పిపోయినప్పుడు, మనం దేవునికి కోపం తెప్పిస్తాం!* దేవునికి కోపం తెప్పించడం భయంకరమైన సంగతి. కోపించిన దేవుడు ఉగ్రుడౌతాడు – "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీయులకు 10:31). రెండవది, *క్షమించడంలో మనం తప్పిపోయినప్పుడు, ఆదిలో మన పాపములకు దేవుడు ఏ శిక్షను నిర్ణయించాడో, ఆ శిక్షకు మనం లోనగుతాం.*

రాజు తానిచ్చిన క్షమాపణను వెనుకకు తీసికొన్నాడు, తన అప్పు చెల్లించేవరకు ఆ దాసుని చెరసాలలో వేయించాడు. అది ఎంత కాలముంటుంది. నిత్యము! అతడు ఆ అప్పును ఎన్నడే తీర్చలేడు. ఆలాగే మన సంగతి కూడా. క్షమించడంలో మనం తప్పిపోయినప్పుడు మనమును అదే శిక్షకు లోనైనవారమై యుంటాం – నిత్య శిక్ష!

వచనం 35లో మనం యిలా చదువుతాం: "మీలో ప్రతివాడును తన సహోదరుని హృదయపూర్వకముగా క్షమింపనియెడల నా పరలోకపు తండ్రియు ఆ ప్రకారమే మీయెడల చేయుననెను." మనము యితరులను క్షమించినదాని మీద దేవుడు మనలను క్షమించడం ఆధారపడియుంటుంది. మన క్షమాపణ *హృదయపూర్వకమైన దైయుండాలి.* మనం క్షమించి నిరాకరించినట్టయితే, మనం క్షమించబడం (మత్తయి 6:14, 15). మనకందరికి దేవుని కనికరము, కృప, మరియు క్షమాపణ మొదటిగా రక్షింపబడడానికి కావాలి అటు తరువాత రక్షణలో నిలిచియుండడానికి కావాలి.

## ముగింపు

ఈ దాసుని కథలో మనం నాలుగు మెట్లను గూర్చి మాట్లాడుకున్నాం: మొదటిది, అతడు క్షమాపణలేనివాడై యున్నాడు; రెండవది, అతడు క్షమించబడ్డాడు; మూడవది, అతడు క్షమించనివాడై యున్నాడు; నాల్గవది, అతడు క్షమింపబడలేని వాడయ్యాడు. ప్రతి ఒక్కరు ఈ నాల్గింట ఏదోయొక వర్గానికి చెందిన వారైయుంటారని నా అనుమానం. నీవు ఏ వర్గానికి చెందుతావ్?

నీవు క్షమింపబడని వాడవైతే, దేవుడు నిన్ను ప్రేమించి నిన్ను క్షమింపగోరుతున్నట్టు జ్ఞాపకం చేసికో – నీ పాపాలు ఎంత భయంకరమైనవైయున్నట్టు నీవు తలంచినా సరే. తన వాక్యమందు ఆయన యిచ్చిన మార్గంలో నీవు ఆయన యొద్దకు వచ్చినట్టయితే, నిన్ను అంగీకరించడానికిని, క్షమించడానికిని నిన్ను తన సొత్తుగా చేసికొనడానికిని ఆయన ఏమాత్రము నిరాకరించడు.

---

సూచన

[1]Burton Coffman, *Commentary on the Gospel of Matthew* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1968), pp. 282-83. [2]Ibid., p. 158. [3]William P. Barker, *As Matthew Saw the Master* (Westwood, N.J.: Fleming H. Revell Co., 1964), p. 97, quoted in Burton Coffman, *Matthew*, p. 285.